'జగనన్న సురక్ష'ని ప్రారంభించిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిం చారని దర్శి శాసనసభ్యులు అన్నారు. శనివారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఒకటో సచివాలయం దరఖాస్తు చేసుకున్న వారికి పంపిణీ చేశారు. సచివాలయం పరిధిలో రేషన్ కార్డులు, భూమి ఆన్లైన్, పెన్షన్ తొలగింపులపై పలు సమస్యలపై వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రజల సద్వి‌ని చేసుకోవాలని ఈ కార్యక్రమంలో మహేశ్వరరావు, కుమిత్ అంజిరెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని సలకలవీడు గ్రామంలో నిర్మించిన సచివాలయ నూతన భవనాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరిస్తూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జగనన్న సురక్ష సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జడ్పీటీసీ బండ్లమూడి వెంకటరాజు, సర్పంచ్ మహాలక్ష్మమ్మ, వైస్ ఎంపీపీ దూదేకుల ఖాజామియా, ఎంపీటీసీ రాణమ్మ, జేసీఎస్ కన్వీనర్ టీవీఎస్పీ శర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 10 కుటుంబాలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 26వ డివిజన్ నందు బంగారపు చేతి వృత్తుల సంఘ సభ్యులు మరియు నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం లో ఒంగోలు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో సుమారుగా 10 కుటుంబాల వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు అ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఈసారి తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చుకు మీ లాంటి యువత ముందుకు రావడం చాలా సంతోషకరమని, ఈసారి తప్పకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుంది ఒంగోలుని అభివృద్ధి పదంలో నడుపటకు మరింత కష్టపడతానని తెలియజేసారు. షావుకారు తేజ, పాలేటి ప్రశాంత్, ఉండవల్లి అభిరామ్, గుండి ముడగాల నాని, తాటిపర్తి నిఖిల్,గుండిముడగాల చిన్ను, ఉండగంటి బాలు, సిరా గోపిక్రిష్ణ, సిరా జస్వంత్ తదితరలను పార్టీలోకి రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొప్పోరావూరి సురేష్, కొలిపర్తి సురేష్, బాబు, టి రవితేజ, పులివర్తి అజయ్, పి వెంకటేశ్వరెడ్డి, జూటూరి కృష్ణ పాల్గొన్నారు.

'కిమ్స్'లో ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక కిమ్స్ హాస్పిటల్‌లో డాక్టర్‌డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ వైద్య బృందాన్ని హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి మెమొంటోలను ఆందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది జులలై 1వ తేదీన డాక్టర్ బిధాన్ చంద్రాయ స్మరించుకుంటూ డాక్టర్స్ దేను జరుపు కుంటామన్నారు. దేవుడు ప్రాణం ఇస్తే ఆ ప్రాణాలను రక్షించే బాధ్యత డాక్టర్లు తీసుకుంటారని కొనియాడారు. హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీహరిరెడ్డి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అంకిరెడ్డి పాల్గొన్నారు.

'ఆస్టర్ రమేష్'లో ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక ఆస్టర్ రమేష్ హాస్పిటల్‌లో శనివారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్య బృందం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ డాక్టర్లసేవలను కొని యాడుతూ జ్ఞాపికలు అందజేశారు. పలు సందర్భాలలో ప్రాణాపాయ స్థితిలో వచ్చిన పేషెంట్లను ఎంతో జాగ్రత్తగా వైద్యసేవలు అందించమే కాకుండా వారి ప్రాణాలను కాపాడుతున్నారని గుర్తు చేశారు. వైద్యవిద్య అభ్యాసానికి, నైపుణ్యానికి, ఆధునీకరణ జోడించి మెరుగైన సేవలను అందించటంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఎల్లప్పుడు ముందు ంటుందన్నారు. హాస్పిటల్ సిఓఓ డాక్టర్ హరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ అత్యధిక శాతం జీవితాన్ని ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్యం కోసం వెచ్చిస్తున్న వైద్యులను ఆయన కొనియాడారు. అత్యవసర పరిస్థితులలో వారి సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆత్యాధునిక వైద్య సేవలు అందించటంలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఎల్లపన్పుడు ముందుంటుందన్నారు.

272 మందికి అక్రిడేషన్ కార్డులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లాలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుకు 2023 మరియు 2024 సంవత్సరాలకు మొదటి విడతలో 272 మందికి మీడియా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలలో జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ప్రధాన రిపోర్టర్లకు శనివారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబరులో అక్రిడిటేషన్ కార్డులు అందించారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు జారీ చేస్తామని, కార్డు మంజూరు కాని వారు రాష్ట్ర సమాచార శాఖ వెబ్సైట్‌లో అవసరమైన వివరాలు, డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి, సదరు దరఖాస్తుతోపాటు సంబంధిత పత్రాలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

పేదవాళ్లందరికీ సంక్షేమ పథకాలు అందాలి

సర్టిఫికెట్‌లు అందజేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. స్థానిక దోర్నాల పంచాయతీ కార్యాలయంలో దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం తీసుక వచ్చిన కొత్త పథకం జగనన్న సురక్ష. ఇప్పటికే ఎన్నో పథకాలు ప్రజలకు అందుతుండగా ఇంకా ఎక్కడైనా మిగిలిపోయిన ప్రజల సమస్యలు ఉంటే వాటిని కూడా పరిష్కరించే దిశగా దేశ చరిత్రలో ఇది వినూత్న పథకం. గతంలో జన్మభూమి కమిటీ ల పేరుతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జగనన్న పారదర్శక పాలనతో తనకు ఓటు వేయక పోయినా అర్హత ఉంటే చాలు పథకాలు అందాలని ఆదేశి స్తున్నారు. దేశంలోనే గొప్ప కార్య క్రమంగా ఇది నిలవబోతోంది. గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరవుతు జవాబుదారితనంకు నిదర్శనంగా నిలుస్తున్నాం. ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందాలనేది లక్ష్యం. ప్రజా సంక్షేమం కోసం ఇంకా పథకాల పరంపర కొనసాగుతుందని తెలిపారు. జగనన్న సురక్షలో భాగంగా ప్రజలకు అవసరమైన అన్ని రకాల సర్టిఫికెట్లను అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా రవణారెడ్డి ఎంపీపీ భర్త గుమ్మ పద్మజాయల్లేష్, గంటవానిపల్లి సర్పంచ్ భర్త వెంకటేశ్వర్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి కిషోర్ కుమార్, డిఎల్పిఓ సాయికుమార్, ఎండిఓ ఎన్ విజయ, చిన్నగుడుపాడు సర్పంచ్ వల్లప్పరెడ్డి పవన్ కుమార్, కార్యదర్శి మోహన్‌రావు, గంటా గురువారెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేసిన తహసీల్దార్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని తహసీల్దార్ ఏ.వేణుగోపాలరావు తెలిపారు. శనివారం మండలంలోని పెద్దబొమ్మలాపురం గ్రామంలో ఎంపీటీసీలు కిక్కూరి విజయలక్ష్మి పొందుగుల నాగలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏ వేణుగోపాలరావు మాట్లాడుతూ జగనన్న సురక్షణ పథకంలో పేద ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను, అందించే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టీఎల్ ప్రసులాదేవి వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి వెంకట్ రెడ్డి, నారాయణరెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన సీఎం

– టీడీపీ ఎస్సీ సెల్ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత ద్రోహి వైఎస్ జగన్ అని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు మరియు దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆదేశాలమేరకు,ఒంగోలు మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ సూచనమేరకు శనివారం ఒంగోలు నగరంలోని మిరియాలపాలెం సెంటర్ నందు వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగినది. ఎస్సీ నాయకులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో మంత్రి ప్రజలకు అండగా ఉండాల్సిన వ్యక్తి ఒక పేదవాడి చావుకి కారణం కావడం దురదృష్టకరమన్నారు. మంత్రి పదవిలో వుండి తానే స్వయంగా చొక్కా విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటని అన్నారు. దళితుల పట్ల కపట ప్రేమ చూపి, దళితుల హత్యలకు కారకుడిగా మంత్రి సురేష్ వుంటున్నారని ధ్వజామెత్తారు. జగన్ రెడ్డి అంబెద్కర్ విదేశీ విద్య పథకానికి జగన్ విద్యా దీవెనగా పేరు మారుస్తున్న ప్పుడు, దళితుడైన డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగిన పాపానికి ఆయన్ని పిచ్చివాడిని చేసి, చంపినప్పుడు, 27 ఎస్సీ పథకాలను రద్దు చేసినప్పుడు నువ్వేమి చేస్తున్నావు అని ప్రశ్నించారు. దళితులను తాకట్టు పెట్టి, ఎవరైతే రాష్ట్రాన్ని నాశనం చేసి, దళిత జాతిని బాగుపడకుండా సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసి, దళిత విద్యార్థులను నాశనం చేసి, విదేశీ విద్య పథకం ద్వారా చదువుకుంటున్న విద్యార్థుల జీవితాలను చితికిపోయేలా చేసిన జగన్ మోహన్ రెడ్డికి కుక్కలాగా, బానిసలాగా దళిత జాతిని తాకట్టు పెట్టడం బాధాకరమన్నారు. ఈ నిరసన కార్యక్రమం లో చుండి శ్యాము, ఎద్దు శశికాంత్ భూషణ్, గుర్రాల రాజవిమల్, పి హగ్గాయిరాజు, నాలం నరసమ్మ, కొఠారి నాగేశ్వరావు, నావూరి కుమార్, గొల్లపూడి బాబురావు, కసుకుర్తి అంకరాజు, డొక్కా శ్రీను, పోలయ్య, ఎల్‌టి భవాని పాల్గొన్నారు.

మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

- అద్భుతమైన పుస్తకం 'చీకటి నుండి వెలుతురులోకి'
- ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నల్లూరి తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : మూఢనమ్మకాల నుండి బయటపడటానికి అద్భుతమైన సాధనం చీకటి నుండి వెలుగులోకి పుస్తకం అని ఎపి ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో శనివారం హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య రచించిన చీకటి నుండి వెలుగులోకి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పుస్తకాన్ని ఎపి ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న)పుస్తక అవిష్కరణ చేశారు. పుస్తకాన్ని సమీక్ష చేసిన "నరసం "అధ్యక్షురాలు తేళ్ల అరుణ మాట్లాడుతూ పలుఅంశాలపై ప్రజలను చైతన్యం చేసేందుకు, పత్రికలకు వెంకటసుబ్బయ్య గారు వ్రాసిన లేఖలను పుస్తకరూపంలో తీసుకరావటం గొప్ప ప్రయోగమని, ఎప్పటికపుడు సమాజ ములో జరుగుతున్న పలు అంశాలను అనగా సమాజంలో బాబాలుచేస్తున్నమోసాలు, మూఢనమ్మకాల పేరుతొ ప్రజలు తమ ధనమాన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని, బాబాలను ప్రభుత్వాలే పెంచి పోషిస్తున్నారని చక్కగా వివరించాడని అరుణ చెప్పారు. ముఖ్యంగా ఇలాంటి పుస్తకం విద్యార్థులకు చేర్చాల్సిన అవసరం ఉందని,చదువుకున్నవారిలో ఎక్కువగా మూఢ నమ్మకాలు ఉన్నాయని, దానికి కారణం వారిలో శాస్త్రీయ దృక్పదం లేకపోవటమే అని, ఇలాంటి పుస్తకం చదివితే వారిలో పెద్దమార్పువస్తుందని స్పష్టం చెసారు. అవిష్కరణ కర్త అన్న నల్లూరి వేంకటేశ్వరులు మాట్లాడుతూ ఇలాంటిపుస్తకాలు ఎక్కువగా రావాలని, తద్వారా సమాజంలొ మూఢ నమ్మకాలు త్వరగాపోతాయని, అందరం మూఢ నమ్మకాలను వదులు కోవాలని విజ్ఞప్తి చేశారు. పుస్తక రచయిత నార్నెవెంకట సుబ్బయ్య మాట్లడుతూ తాను ప్రజలను చైతన్యపరచేందుకు కొన్ని సంవత్సరాలుగా పత్రికలకు లేఖలువ్రాస్తున్నానని వాటిని పుస్తకరూపంగా తీసుకొచ్చానని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో ఇంకా చుంచు శేషయ్య, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారవు మాట్లాడారు. ఈ సమావేశంలో రచయిత నాగభైరవ ఆదినారాయణ, రిటైర్డ్ జడ్జి నాగేశ్వరరావు, లలితకుమారి, జైభీం వెంకటరావు, రాఘవరావు, హేతువాద సంఘ జిల్లాఅధ్యక్షుడు మొఘల్ కాలేషా బేగ్, ఉపాధ్యక్షుడు మాచర్ల రావు, నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ధ్రువపత్రాల పంపిణీలో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : కంభం గ్రామ పంచాయతీ పరిధిలోని సచివాలయాలు 1 2 లలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యుడు అన్నా వెంకట రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై జగనన్న సురక్ష సచివాలయ పరిధిలోని ప్రజలకు సర్టిఫికెట్లను ధృవీకరణ పత్రాలు అందజేశారు అన్నా మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా ఎవరికైతే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలు కానీ లేదా ధ్రువ పత్రాలు అవసరం ఉన్నవారిని గుర్తించి వారికి ఆ పథకాలు లేదా ధ్రువ పత్రాలను అందజేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలియజేశారు. 11 రకాల పథకాలు కాకా ఇంకా ఏమైన సమస్యలు ఉంటే వాటిని 1902 జగన న్న చెబుదాంలో పొందు పరిచి సమస్యను పరిష్కరించ వలసినదిగా సంభందించిన అధికారులకు వలంటీర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రది నిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రపంచ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన తాళ్లూరులో దర్శి నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీవి నారాయణ రెడ్డి శనివారం కౌలు దారులకు కౌలు కార్డులు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కౌలు రైతులు ప్రభుత్వం నుండి లభించే పథకాలను పొందదానికి గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకుని అన్ని రకాల పత్రాలు సమర్పించిన వారికి పంట సాగుదారు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఇంతకుముందు నమోదు చేసుకున్న వారిని గుర్తించి వారికి కౌలు కార్డులు అందించడం జరుగుతుందని ప్రత్యేక అధికారి జీవీ నారాయణరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. పలు గ్రామాలకు చెందిన కౌలు రైతులకు ఈ కార్డులు మంజూరు చేశారు. ఇప్పటికైనా ఎవరైనా కౌలు రైతులు గుర్తింపు కార్డులు లేనట్లయితే రైతు భరోసా కేంద్రాల ద్వారా పేర్లు నమోదు చేసుకుని గుర్తింపు కార్డులు పొందవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, ఈఓఆర్‌డి కేజీఎస్ రాజు, డిప్యూటీ తహసిల్దార్ ఇమాన్యుల్ రాజు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రజా అవసరాలు తీర్చేందుకే జగనన్న సురక్ష ప్రారంభించారని వైఎస్‌ఆర్సిపి నాయకులు నాగూర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని పందువ నాగులవరం గ్రామంలో జగనన్న సురక్ష సర్పంచ్ దమ్ము లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ప్రజల అవసరాలు తీర్చేందుకే ప్రారంభించారని గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం చేరవేయాలని అన్నారు. ఈ క్రమంలో ఎమ్మార్వో చిలకల నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అందజేయాలని అందుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథిలతో కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, దమ్ము కేశవులు, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటరీలు గృహసారథులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కృష్ణారెడ్డి తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం తంగిరాలపల్లి సచివాలయ పరిధిలో క్యాంపుల నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని సచివాలయంలోని వాలంటీర్లు సర్వే నిర్వహించి ప్రజలకు అందవలసిన పథకాలను సేవలను గుర్తించి సచివాలయాలలో దరఖాస్తు చేయించారు. వారం రోజులపాటు దరఖాస్తు చేసిన సర్వీసులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను శనివారం మండల అధికారులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న 620 పైగా ధ్రువీకరణ పత్రాలను మండల అధికారులు అర్హులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోకల నాగ మల్లేశ్వరి యాదవ్, డిప్యూటీ తాశీల్దార్ రాజేష్, ఈవోపీఆర్డి కోటయ్య, మాజీ సర్పంచ్ తోకల రాజయ్య పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు టంగుటూరు అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మంచి మనిషి, స్నేహ స్వభావి చదలవాడ చంద్రశేఖర్‌కి శనివారం జన్మదిన శుభాకాక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అనీల్, సాగర్, ఆనంద్, సునీల్, సురేష్ గర్నిపూడి సుబ్బారావు పెరికల్ దయానంద బక్క సుదర్శన్ పొదిలి బ్రహ్మయ్య, ఎంపీటీసీ, టిడిపి నాయకులు తెలిపారు.

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయుమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

ప్రకాశం జిల్లా (పాత) : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 9-416/419, 1వ అంతస్తు, ఎన్ఆర్‌టి రోడ్, ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఎ.పి. ఫోన్: 08593-22322, **తేది: 13-07-2023 ఉదయం 9:30 గంటలకు**

అద్దంకి: 9847 10206 10254 10257 10281 10294 10408 10470 10561 10571 10595 10599 10602 10604 10612 10647 10713 10774 10825 10888 10889 10890 10891 10903 10971 10985 11021 11038 11080 11114 11116 11125 11166 11186 11192 11194 11204 11209 11257 11260 11271 11290 11301 11313 11314 11319 11338 11377 11390 11395 11406 11442 11447 11448 11450 11469 11470 11570 11584 11606 11609 11619 11663 11754 11755 11766 11768 11836 11843 11856 11879 11882 11932 11941 11942 11945 11946 11951 11955 11976 11977 11988 11990 12017 12037 12091 12125 12126 12128 12138 12158 12170 12188 12198 12206 12220 12228 12234 12239 12247 12266 12268 12284 12331 12340 12347 12350 12351 12371 12386 12388 12396 12400 12415 12423 12428 12452 12458 12460. **కందుకూరు:** 2582 2688 2752 2803 2864 2880 2982 2988 2989 2995 3032 3040 3069 3145 3169 3170 3181 3185 3297 3335 3340 3383 3396 3406 3410 3412 3419 3420 3448 3483 3500 3507 3511 3567 3569 3574 3602 3645 3646 3653 3655 3656 3658 3660 3671 3676 3679 3681 3687 3689 3690 3691 3696 3703 3718 3723 3726 3731 3747 3753 3763 3765 3778 3815 3817 3818 3834 3846 3856 3859 3861 3868 3870 3877 3878 3894. **మార్కాపూర్:** 7872 8084 8092 8225 8604 8618 8744 8806 8888 8987 9014 9015 9018 9019 9021 9035 9037 9048 9059 9064 9065 9068 9081 9084 9085 9086 9091 9097 9098 9099 9108 9109 9114 9118 9121 9122 9126 9132 9151 9152 9154 9181 9182 9187 9188 9192 9195 9200 9202 9212 9214 9216 9217 9220 9236 9238 9246 9256 9259 9260 9262 9268 9269 9270 9277 9278 9279 9281 9283 9289 9292 9303 9305 9308 9309 9314 9318 9327 9329 9335 9337 9341 9343 9345 9346 9349 9355 9379 9386 9389 9394 9396 9402 9408 9410 9411 9415 9416 9428 9435 9436 9438 9451 9452 9455 9456 9469 9472 9473 9476 9480 9482 9485 9494 9495 9497 9499 9500 9502 9516 9521 9548 9561 9573 9574 9575 9577 9581 9585 9587 9618 9619 9635 9636 9637 9638 9639 9641 9642 9643 9654 9659 9660 9661 9667 9672 9676 9682 9683 9695 9705 9711 9714 9715 9717 9722 9723 9728 9744 9747 9749 10064 10353 10355 10381. **ఒంగోలు:** 5756 6387 6510 6550 6588 6703 6717 6722 6732 6883 6891 6900 6910 6912 6918 6927 6939 7029 7030 7041 7052 7082 7085 7106 7136 7160 7165 7169 7188 7194 7198 7199 7228 7321 7322 7324 7325 7337 7342 7360 7361 7379 7380 7403 7436 7438 7446 7463 7470 7483 7496 7499 7504 7530 7531 7538 7590 7599 7606 7623 7640 7657 7658 7663 7677 7689 7692 7710 7716 7728 7730 7737 7739 7740 7744 7745 7746 7747 7753 7757 7758 7764 7772 7784 7786 7807 7820 7822 7823 7826 7835 7875 7883 7894 7903 7936 7955 7978 7980 7990 7997 8001 8008 8010 8012 8017 8026. **ఒంగోలు-2:** 2780 2831 2885 9557 9605 9617 9651 9652 9662 9795 9807 9853 9862 9942 9990 10023 10051 10093 10123 10193 10200 10211 10247 10248 10288 10345 10355 10407 10431 10484 10485 10512 10515 10575 10587 10667 10683 10692 10706 10715 10717 10733 10735 10768 10784 10834 10835 10836 10839 10865 10872 10894 10897 10914 10918 10942 10948 10974 10985 11011 11014 11020 11022 11026 11060 11063 11068 11109 11118 11122 11132 11139 11140 11142 11144 11153 11154.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లేదా రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనివేయు వేళల్లో బంగారు వేలం వేయుదానికి. వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం ఆదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేది, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 12-07-2023వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456.

తేది: 02-07-2023 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

'జగనన్న సురక్ష' ప్రారంభించిన ఎంపీపీ అమూల్య

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ తాటిచెర్ల గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కామూరి అమూల్య శనివారం ప్రారంభించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అలానే రేషన్ కార్డులు కుల ధృవీకరణ పత్రాలు ఇలా పలు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు నెల మొత్తం ఉచితంగా పొందవచ్చని ఎంపిపి అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని ఉద్దేశంతో సీఎం జగనన్న ఈ కార్యక్రమాన్ని రూపొం దించారని ఎంపీపీ అన్నారు. స్థానిక జడ్పిటిసి వెంకట నాయుడు సర్పంచ్ రంగమ్మ,ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రంథాలయాలకు ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర పౌర శాఖ గ్రంథాలయ సంచాలకులు డాక్టర్ ఎంఆర్ ప్రసన్న కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో గ్రంథాలయాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయంలో విశాలమైన గదులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠకులకు సాహిత్యంతో కూడిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలకు అన్ని రకాల గ్రంథ పుస్తకాలు ఉంచడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయ పుస్తకాల ద్వారా పిల్లలకు అవగాహన పెంచాలన్నారు. వారం వారం చిన్నపిల్లలకు గ్రంథాలయ పుస్తకాల ద్వారా క్విజ్ పోటీలు ఏర్పాటు చేసి వారిలోని మేధాశక్తిని బయటకు తీయాలన్నారు. అనంతరం పుస్త కాలను తనిఖీ చేసి,రికార్డును తనిఖ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు వి విజయ కుమారి, ఆర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

భూ యజమానులు ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు సహకరించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : భూ యజమానులు ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు సహకరించి ప్రభుత్వ లబ్ధి చేకూరే విధంగా చూడాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అన్నారు .మండల కేంద్రమైన తాళ్లూరులో శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కౌలు రైతుల చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా కోఆర్డినేటర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులకు ఎలాంటి నష్టం కలగకుండా ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు పంట సాగు ధ్రువపత్రాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగు హక్కు చట్టం 2019 ప్రకారం ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు, భూ యజమానులకు నష్టం కలిగించకుండా పంట సాగు ధ్రువపత్రాలు ఉన్నట్లయితే ప్రభుత్వం నుండి లభించే పథకాలైన రైతు భరోసా, పంట నష్టం, ఇన్పుట్ సబ్సిడీలు పొందే అవకాశం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య మాట్లాడుతూ భూ యజమానులు మంచి మనసుతో ఎస్సీ ఎస్టీ కౌలు రైతులకు తగిన పత్రాలు అందించి సాగు పత్రాలు వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ పర్సన్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, కౌలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -ఒంగోలు : మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉమా మనోవికాస కేంద్రంలోని పిల్లలకు అవసరమైన దుప్పట్లు, పేస్టులు సబ్బులు, నిత్యవసర వస్తువులు అందజేశారు.అలాగే ఉదయం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు గంగవరపు విజయ భాస్కర్, జోషి హేమంత్, తమ్ములూరి కిషోర్ బాబు ఎం యోనా, జి ఏసోబు, అభిషేక్ పాల్, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా బిఎంసీ జయంతి

విశాలాంధ్ర-పామూరు : మాజీ జెడ్పిటిసి, మహాలక్ష్మి మిల్క్ డైరీల అధినేత, మండల టిడిపి నాయకులు చౌదరి 61వ జయంతి వేడుకలను శనివారం మండల టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శేషు మా థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన బిఎంసి జయంతి వేడుకల్లో కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి బిఎంసి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎంసి మరణం తెలుగుదేశం పార్టీకే గాకుండా వ్యక్తిగతముగా నాకు తీరని లోటు అన్నారు. నమ్ముకున్న కార్యకర్తలకు పార్టీలకతీతంగా అండగా నిలిచే బిఎంసి చిరస్మరణీయుడని కొనియాడారు. మండలంలో పలుచోట్ల బిఎంసి జయంతి వేడుకలను నిర్వహించారు.

జోరుగా బెల్ట్ షాపులు

- ప్రభుత్వ దుకాణాల నుంచి యథేచ్ఛగా సరఫరా
- మామూళ్ల మత్తులో ఎస్ఈబీ పోలీసులు
- యర్రగొండపాలెంలో మండల నాయకుడిదే హవా
- బోయలపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో పాట నిర్వహించి బెల్టు షాపు
- ప్రతి ఊర్లో అరడజనకు పైగానే

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో మద్యం బెల్ట్ షాపులు జోరుగా నడుస్తున్నాయి. వీధికో బెల్ట్ షాప్ నడుస్తోంది. మండల కేంద్రంలో ఉన్న మూడు ప్రధాన దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు మద్యం బాటిళ్లలను సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ షాపులలో ఉండే సూపర్వైజర్లు కీలకంగా మారి వాచ్మెన్ల చేత కేసులు కేసులు తరలిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయటం వల్ల ఒక్కో బాటిల్‌కు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారు. బెల్ట్ దుకాణాలను మూసి వేయించాల్సిన ఎస్ఈబీ అధికారులు మామూళ్లకు కక్కుర్తి పడి వాటి జోలికి పోవడం లేదు. దీంతో బెల్ట్ దుకాణాలు పుట్టగొడుగుల్లా తెరుస్తున్నారు. ఒక్కో గ్రామంలో ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. వాటి నిర్వాహకులు ఏమాత్రం భయం లేకుండా షాపుల ముందే మద్యం బాటిళ్లను పెట్టి అమ్ముతున్నా రంటే వారి బరితెగింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాలలో ఉన్న ఒక్కొక్క బెల్ట్ షాప్ నుంచి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు, రెస్టారెంటుకు రూ.6వేల చొప్పున ఎస్ఈబి పోలీసులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రతినెల నిర్వహణ దగ్గర్నుంచి పోలీసులు వచ్చి డబ్బులు తీసుకెళ్తున్నట్లు చెప్తున్నారు. నిర్వాహకులు తమకు ఇబ్బంది లేనట్లుగా భావించి ఉదయం ఏడు గంటలకి షాపులు తెరిచి రాత్రి 12 గంటల వరకు అమ్ముతున్నారు. క్వాటర్ కు రూ.50 నుంచి రూ.100 వరకు అదనంగా తీసుకొని ఇస్తున్నారు. ఎస్ఈబీ పోలీసులు నామమాత్రపు తనిఖీలు కూడా చేయటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 7గంటల నుంచి 10 గంటల వరకు యర్రగొండపాలెం పట్టణంలోని మూడు ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి, అమానిగుడిపాడు లోని మద్యం దుకాణం నుంచి, పుల్లలచెరువు మండలంలోని రంగన్నపాలెం, పుల్లలచెరువు, ముటుకులలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి పెద్ద ఎత్తున మద్యం కేసులు బెల్టు షాపులకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా ఎస్ఈబీ అధికారులు స్పందించి గ్రామాల్లో నిగాపెంచి బెల్ట్ షాపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులందరికీ ధ్రువీకరణ పత్రాలు అందాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో అర్హత గల ప్రతి పేదవానికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సచివాలయ సేవలు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మండల స్పెషల్ ఆఫీసర్(ఏపీఎంఐపి) పివి రమణ అన్నారు. మండలంలోని పులిపాడు, పోలవరం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచి ముక్కు మల్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి పేదవానికి అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. తహసీల్దార్ ఎండి నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ ఆన్లైన్ సేవలను గ్రామస్థాయి లోనే ప్రజలకు అందించి వారి సేవలను తీర్చి దిద్దడం మనందరి బాధ్యత అన్నారు. ఎంపీడీవో కే కుసుమకుమారి మాట్లాడుతూ వివిధ పథకాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికీ సచివాలయం వద్దనే పత్రాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండల సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేదల అభివృద్ధి కోసం జగనన్న సురక్ష పథకం ప్రత్యేకంగా ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. ఈవో పిఆర్డి. ఈ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో అన్ని రకాల సేవలు అందిస్తున్నందుకు ప్రజల వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం 303 రకాల సేవలు అందించడం జరిగింది అన్నారు. కులము సర్టిఫికెట్ 119, ఆదాయం 107, మ్యారేజ్ సర్టిఫికెట్1, నెంబర్ యాడింగ్3, అడ్రస్ 1, స్ప్లిటింగ్ రైస్ కార్డు8, ఫ్యామిలీ మెంబర్1, ఈ డబ్ల్యూ ఎస్2, ఆధార్ సర్వీసులు38 మొత్తం 303 సేవలు అందించడం జరిగిందన్నారు.

విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయుటను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన ధర్నా కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయటం జరిగినది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు 2021 మే నెలలో వాడిన విద్యుత్తు యూనిట్కు మరో 20 పైసలు అదేవిధంగా మొత్తం ఒక యూనిట్కు 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ వేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని విడనాడాలని అన్నారు. విద్యుత్తు రంగాన్ని ఆదాని తదితర బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని, మన రాష్ట్రంలో 30 సంవత్సరాల పాటు వ్యవసాయానికి అందించే మొత్తం విద్యుత్తు తయారు చేసే ఒప్పందం ప్రధాని చేసుకున్నారని విదేశాల బొగ్గు సరఫరా చేసేది బొగ్గు రవాణా చేసే ఓడరేవులు అధాన్వేనని ఇప్పుడు తాజాగా స్మార్ట్ మీటర్లు తయారు చేసే కంపెనీ ఆదానే ప్రారంభించారని అన్నారు. విద్యుత్ రంగం మొత్తం ఆదాని కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్ళిపోతుందని ప్రభుత్వాలు వారికి దోచిపెడుతున్నాయని అన్నారు. రాజకీయ అవినీతిపరులు కార్పొరేట్లు పాలకులు కుమ్మక్కై రెండు మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్తును బహిరంగ మార్కెట్లో 10 నుండి 20 రూపాయలకు కొంటున్నారని ఆయన అన్నారు. 1200 కోట్ల రూపాయలు అప్పనంగా చెల్లించారు రేపో మాపో సర్దుబాటు చార్జీల పేరుతో మళ్లీ భారం ప్రజలపై వేస్తారని వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించటం వలన ఉచిత విద్యుత్తుకు ఎసరు పెట్టబోతున్నారని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయిన జగన్ ప్రభుత్వం ప్రతినెల వంటగ్యాస్ లాగానే కరెంటు చార్జీలు కూడా పెంచుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.గురునాథం, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీయం నాయకులు అమీర్ బాషా, జనసేన నియోజకవర్గ ఇంచార్జి భీమిశెట్టి వెంకటేశ్వర్లు, సాయి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు బాలకృష్ణ రెడ్డి, సీపీఐ నాయకులు వెంకట శివయ్య, గుంటూరు శ్రీను, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆవుల యోగయ్య, వెంకటాద్రిపాలెం సర్పంచి శ్రీశైలం పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సేవలను ప్రజలకు చేరువ చేయండి

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : జగనన్న సురక్ష సేవలను ప్రజలకు చేరు చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలోని 11 రకాల సర్టిఫికెట్లతో పాటు ఇప్పటికే సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాల అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని భూ సంబంధిత సమస్యలు ఇతర సమస్యలను కూడా ఈ కార్యక్రమంలో పరిష్కరించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉచితంగా వారం రోజుల లోపల అందజేయడం జరుగుతుందని అన్నారు. అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది సురక్షపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ ప్రాజెక్టు పిడి కే మాధురి, నియోజకవర్గ మానిటరింగ్ అధికారి జి నాగేశ్వరరావు, ఎంపిపి మురళీకృష్ణ, తాసిల్దార్ ప్రసాదరావు, యుపిఆర్డి ఆర్ జనార్ధన్ సచివాలయ కన్వీనర్ సూరవరం పెద్ద వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె రాజకుమారి, వీఆర్వో రఘురామయ్య, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న 94 మంది లబ్ధిదారులకు దూపత్రాలను అందజేశారు.

తాళ్లూరిని పరామర్శించిన దారపనేని

విశాలంధ్ర-పామూరు :

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ ఎస్సీ కాలనీ సీనియర్ రాజకీయ నాయకులు, దారపనేని కుటుంబానికి అత్యంత విధేయుడు. తాళ్లూరి రామయ్యను శనివారము కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు ఎడమ కాలికి గాయమైనందువలన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామయ్యను ధారపనేని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, చికిత్సకు అవసరమైన సదుపాయాలు సమ కూరుస్తానని భరోసా ఇచ్చారు. స్పందించిన రామయ్య జీవితమంతా మీ దయదాక్షిణ్యాల మీద ఆధారపడ్డామని, మా కుటుంబమంతా భవిష్యత్తులో కూడా మీ వెంటే ఉంటామని భావోద్వేగంతో అన్నారు. పామూరు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ దేవరకొండ చెన్నకేశవులు, నూతంగి నారాయ ణరావు, తిరివీధి ముకుందరావు, ఇమ్మానియేల్, కృపారావు, దేవయ్య, పాములయ్య, నగేష్, దారపనేని వెంట ఉన్నారు.

ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే

విశాలాంధ్ర -ఒంగోలు : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఒంగోలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి డాక్టర్స్ డే సందర్భంగా ప్రజలకు అల్లోపతి వైద్య విశేషాలు, ఆవశ్యకతను వివరించారు. అనంతరం ఏకేవీకే కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జాలాది మణిబాబు కార్యదర్శి డాక్టర్ రంగనాథ్ బాబు కోశాధికారి డాక్టర్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులైన డాక్టర్ చేబ్రోలు నాగేశ్వరరావు గారిని గౌరవ సూచికంగా సన్మానిం చారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ వీరయ్య చౌదరి, డాక్టర్ శివ సీతారామయ్య, నాగయ్య నాయుడు, సుధాకర్, మహేష్, సుభాష్ కళ్యాణ్, రమేష్, సందీప్, జై కిషోర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ నందు సాయంత్రం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి సి రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ వైద్యుల సమక్షంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు నందు నూతనంగా నిర్మించిన జండా స్తూపాన్ని ఆవిష్కరించారు. వైద్యులందరూ సమాజం పట్ల సమాజంలోని పౌరులతో ప్రేమగా మరియు బాధ్యతతో ఉన్న అంకితం అవుతామని ప్రమాణం చేశారు.

'భవిష్యత్తుకు గ్యారంటీ'కి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుంది. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న కష్టాలను, స్థానిక సమస్యలను తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముందు వాపోతున్నారు. స్థానిక సమస్యలపై స్పందించిన ఉగ్ర సింహారెడ్డి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నారు. బోరు మరమ్మతులకు, తాగునీటి పైపులైను పొడిగింపు, వీధి దీపాల ఏర్పాటుకు సొంత నిధులతో పనులు చేస్తున్నారు. శనివారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో దేవంగనగర్, టకారి పాలెం, కాశిరెడ్డి కాలనీలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ముక్కు నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు, యువతకు, మహిళలకు, రైతులకు పేదలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన తర్వాతే చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ పేరిట సంక్షేమ పథకాలు ప్రకటించారని మాజీ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రచారం చేస్తూ ప్రచార పత్రాలను అందించారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, షేక్ రిజ్వాన్, రాచమల్ల శ్రీనివాసుల రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల సంక్షేమానికి బాధ్యత తీసుకుంటాం

ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : పోలీస్ సిబ్బందికి ఒత్తిడి, ఆందోళనను దూరం చేసి ప్రజలకి మెరుగైన సేవలు అందించే విధంగా చేయడమే లక్ష్యం గా పనిచేయనున్నట్లు జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ అన్నారు. పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్ వెల్ఫేర్ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఎస్పీ పోలీస్ సిబ్బంది యొక్క తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడి, వారేమి చేసున్నారో వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. మనమంతా పోలీస్ కుటుంబంలో భాగమని, మీలో ఒంటరిగా ఉన్నామనే భావన ఉండకూడదని, మీరందరూ నా పేరెంట్స్ లాగా భావిస్తున్నానని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టి తీసుకొస్తే పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.ఆరోగ్యమే మహా భాగ్యమని, వారు ఆరోగ్యంగా పట్ల శ్రద్ధ వహించాలని, రోజువారి ఫిజికల్ ఫిట్ నెస్ పై దృష్టి సారించి మెడిటేషన్, యోగ, వాకింగ్ వంటివి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పని భారం ఎక్కువ ఉంటుందని, సుదూర ప్రాంతాల్లో పోస్టింగులు, నైట్ డ్యూటీ, బందోబస్తు వంటి విధుల వలన తల్లిదండ్రులతో కలిసి ఉండే అవకాశం తక్కువగా ఉంటుందని, తద్వారా వారి బాగోగులు చూసుకోవడం సంక్లిష్టంగా అవుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల పరిధిలో ఒంటరిగా జీవించే పోలీస్ సిబ్బంది యొక్క తల్లిదండ్రులను గుర్తించి వారితో సంక్షేమ సమావేశాలు నిర్వహిస్తున్నామని, వారికి ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని, వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రాథమిక దశలో అనారోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్స అందించేలా సముచిత చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృధాప్యంలో తలెత్తే వివిధ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తగిన వైద్య సలహాలు, జనరల్ మెడిసన్ ఇవ్వటం జరిగిందని తెలియజేశారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది సంక్షేమానికి, ఆరోగ్య పరిరక్షణకు, అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, విధుల్లో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, పోలీస్ కుటుంబ సభ్యుల భద్రత, ఆరోగ్య సంక్షేమంపై తగు చర్యలు తీసుకొని తద్వారా సిబ్బందిలో ఒత్తిడి, ఆందోళనను దూరం చేసి ప్రజలకి మెరుగైన సేవలు అందించే విధంగా చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ తెలిపారు. సిబ్బంది యొక్క తల్లి తల్లిదండ్రులు ఏవైనా సమస్యలు తక్షణ సహాయం కోసం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), ఎఆర్ డిఎస్పీ, వెల్ఫేర్ ఆర్ఐ మరియు గ్రామ/వార్డ్ సచివాలయం మహిళా పోలీస్‌ని సంప్రదించవచ్చని ఎస్పీ సూచించారు.

జాతీయరహదారిపై లారీ బోల్తా

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం అనంతపురం అమరావతి జాతీయ రహదారిపై రాయచూర్ నుంచి విశాఖపట్నం సున్నం లోడుతో వెళ్తున్న లారీ పల్టి కొట్టడం జరిగింది. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో లారీకి బర్రె అడ్డం రావడంతో బర్రెను తప్పించబోయి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లారీ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. కంభం యుటర్న్ వద్ద వందల సంఖ్యలో ఆక్సిడెంట్లు జరుగుతున్న హైవే అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. హైవే అధికారులు స్పందించి ప్రమా దాలు జరగకుండా నివారించాలని ప్రజల కోరుతున్నారు.

ఘనంగా నో బ్యాగ్ డే

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం కట్టశింగనపాలెం ప్రాథమిక పాఠశాల నందు 'సృజన'లో భాగంగా సంతకాల చెట్టును విద్యార్థులు చార్ట్ పేపర్స్‌తో తయారు చేసి, తయారు చేసిన చెట్టు పై సంతకాలు చేశారు. తద్వారా చెట్టు తయారీ, తమ సంతకాలు ఎలా చేయాలో విద్యార్థులు నేర్చుకున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు జి. వేణు, సయ్యద్ సుభాని మార్గానిర్దేశం చేశారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం జముకులదిన్నె మర్రి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్శి గడియారస్తంభం నుండి భారీ ర్యాలీగా జముకులదిన్నె చేరారు. శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ర్యాలీలో పాల్గొన్నారు. రాజంపల్లిలో జముకులదిన్నెలో సత్యనారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించి జన్మదిన కేకును కట్ చేశారు. శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌కి గజమాలతో స్వాగతం పలికారు. సత్యనారాయణ గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిశెట్టి శ్రీధర్, కుమ్మితం అంజిరెడ్డి కొరివి ముసలయ్య, సచివాలయ కన్వీనర్ రాజంపల్లి సర్పంచ్ విజయకుమార్, గోపు ఎర్రయ్య, కేసరి రాంభూపాల్‌రెడ్డి, షేక్ అమీన్ భాష, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్తు అధికారులపై ధ్వజమెత్తిన మహిళలు

విశాలాంధ్ర-దర్శి : విద్యుత్తు స్తంభాలు, లైను సక్రంగా లేవని గతంలో ఒక విద్యుత్ వైరు తెగి వ్యక్తిపై పడపోయిందని, ఆ వ్యక్తికి తృటిలో ప్రాణాపాయము నుండి తప్పించుకున్నారని సమావేశంలో బహిర్గతంగా తెలిపారు. వెంటనే స్పందించిన ఈవోఆర్డి శోభన్‌బాబు ఈ సమస్యలను సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకు పోవడం జరిగింది. జరిగిన పౌర హక్కుల దినోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల స్పెషల్ అధికారి కె, రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రవికుమార్ తెలిపారు. వెంటనే దళితసేన దర్శి నియోజకవర్గం కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ చామంతిపూడి ఎస్టి చెందినటువంటి యానాది కాలనీలో విద్యుత్ స్తంభాలు ఒక పక్కకు వరిగి ఉన్నాయని విద్యుత్ తీగలు కిందికి వ్రేలాడి ఉండటం వల్ల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తిరుగుతున్నారని ఆయన తెలిపారు. ఇక్కడికి విద్యుత్తు ఏఈ రావాలని, వచ్చి మాకు వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రేమ్ కుమార్ సభలో తెలిపారు. వెంటనే వచ్చి, రెండు రోజుల్లో విద్యుత్ స్తంభాలను ప్రజలకు అడ్డు లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ ఆకుల రవిశంకర్, ఈవోఆర్డి జి సాంగ్‌బాబు, హాస్టర్ వార్డెన్ జనార్దన్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, విద్యాశాఖ సిబ్బంది ఏసోబు, వీఆర్ఓ మీ, పంచాయతీ కార్యదర్శి కాశీ నాయక్ , సచివాలయం,సిబ్బంది ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' ప్రజల్లోకి తీసుకువెళదాం

విశాలాంధ్ర-వెలిగండ్ల : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దామని మండల సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం అన్నారు. శనివారం మండలంలోని గుడిపాటిపల్లి సచివాలయంలో సర్పంచ్ కటికల రిబ్కా అధ్యక్షతన జగనన్న సురక్ష పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో తాటిపూడి సుకుమార్, స్పెషల్ ఆఫీసర్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ పథకం సచివాలయ సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి పథకాన్ని ప్రజలకు అందే విధంగా చూడాలని తెలిపారు.

'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామములో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొండేపి ఇంఛార్జి వరికూటి అశోక్ బాబు విచ్చేసి ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇంటికే తెచ్చిస్తున్నారని గ్రామంలోని పలు సమస్యలపై రెవెన్యూ భూ సర్వే సచివాలయం ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నారని, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ, విద్యార్థులకు అమ్మ ఒడి అనేక సంక్షేమల ద్వారా ప్రజలకు చేరువవుతున్నారన్నారు.